మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

సర్కార్ దవాఖానను సామాన్యుడు

నాది అనుకోవాలి

- సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో మెరుగైన వసతులు కల్పిస్తాం
- గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్ మెడికల్ కాలేజీల్లో వసతుల కల్పనకు చర్యలు
- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా
- మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నూతన దవాఖాన పనుల పరిశీలన

దవాఖాన నిర్మాణ మ్యాప్‌ను పరిశీలిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహా, ఎమ్మెల్యే, కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 07 ప్రభాతవార్త: పేదలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రమాణాలతో కూడిన మెరుగైన వైద్యం అందిం చేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర వైద్యా రోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న 1003 పడకల జనరల్ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆయన పరిశీలిం చారు. మెడికల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, రాష్ట్ర మౌలిక సదు పాయాల సంస్థ ఇంజనీరింగ్ అధికారి నిర్మాణ వివరాలు మ్యాప్ ద్వారా వివరించారు. నిర్మాణ వివరాలు తెలుసుకొని సూచనలు చేశారు.సంవత్సరం చివరిలోగా ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసుకు ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొత్తగా నిర్మాణం చేస్తున్న జనరల్ ఆసుపత్రి 1003 బెడ్‌లు, ఎంసిహెచ్‌లో 220 బెడ్‌లు కలిపి 1225 బెడ్‌లకు గాను అదనంగా డాక్టర్‌లు, సిబ్బంది,టెక్నిషియన్‌లు, ఫార్మాసిస్టులు ఇతర సిబ్బంది అదనంగా 600లకు పైచిలుకు అవసరం ఉంటుందని, ప్రభుత్వం అదనపు సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. జిల్లా లోని గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్‌లో మెడికల్ కాలేజీ ల్లో అన్ని వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పిహెచ్‌సి, సబ్ సెంటర్, ఏరియా ఆసుపత్రులు, బోధన ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. సామా న్యులు సర్కార్ దవాఖాన నాది అనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కృషి చేస్తోందని, అన్ని ఆసుపత్రుల్లో వైద్య పరికరాలు, మందులు, అదనపు సిబ్బం ది, డైట్ ఇతరత్రా సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈనెల 9న ముఖ్యమంత్రి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగంతో చర్చించి సాగునీటి ప్రాజె క్టులు, విద్య, వైద్యరంగం, పర్యాటక రంగ అభివృద్ధికి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి తదితర అంశాలపై సమీక్ష చేయనున్నట్లు తెలిపారు. రాబోయే సంవత్సరాల్లో సామాజిక, ఆర్థిక అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై జిల్లాల వారిగా సమీక్ష సమావేశాలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలోమహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి, కలెక్టర్ జయేందిర బోయి, ఎస్‌పిడి జానకి, అదనపు కలెక్టర్‌లు శివేంద్రప్రతాప్, ఎస్.మోహన్‌రావు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.కృష్ణ, ఆసుపత్రిసూపరింటెండెంట్ జీవన్ ఉన్నారు.

మంత్రికి మొక్క బహూకరిస్తున్న కలెక్టర్ విజయేంద్రబోయి

దవాఖానలో పనులను పరిశీలిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహా, ఎమ్మెల్యే యెన్నం, కలెక్టర్ విజయేంద్ర బోయి

రేపు పాలమూరుకు

సీఎం రేవంత్‌రెడ్డి

- వెయ్యి పడకల దవాఖాన సందర్శన అనంతరం సమీక్ష
- ఐడిఓసిలో ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులు, అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన మంత్రులు దామోదర రాజనర్సింహా, జూపల్లి కృష్ణారావు
- ప్రాజెక్టులు, విద్యా,వైద్యం ఇతర సమస్యలపై సమాచారం సిద్ధం చేయాలని ఆదేశం

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 07 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్య రంగం,పర్యాటక అభివృద్ధికి సైపుణ్య శిక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ఎంపిలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్‌లు, జిల్లా యంత్రాంగంతో సమీక్ష చేసినట్లు జిల్లా ఇంఛార్జి మంత్రి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఉమ్మడి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, విద్యా, వైద్యరంగం, పర్యాటక అభివృద్ధి, స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగంతో సమీక్షించారు.
సమావేశానికి నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, శంకరయ్య, రాజేష్‌రెడ్డి ,వాకిటి శ్రీహరి, జి. మధుసూదన్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, పర్ణికారెడ్డి, వంశీకృష్ణ ,మేఘారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, -మిగతా4లో..

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

సమస్యలపై పూర్తి అవగాహన ఉంది

- మక్తల్ అభివృద్ధిపై ఎల్లవేళలా కృషి చేస్తాను
- రేపు సీఎం రేవంత్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాపై రివ్యూ సమావేశం
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ టౌన్,జులై 07 ప్రభాతవార్త : మక్తల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని, ఈ ప్రాంత సమస్యపై పూర్తి అవగాహన ఉందని, నియోజకవర్గం కోసం రోజుకు 18 గంటలు కష్టపడుతున్నానని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మక్తల్ ప్రాంత వాసులు తనమీద నమ్మకంతో దాదాపు 18 వేల మెజార్టీతో గెలిపించారని అన్నారు. గత ముప్పై ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, తన గురించి మక్తల్ ప్రజలతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలకు ఇతర మంత్రులు, నాయకులు అందరికి తెలుసని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఇతర నాయకుల ఆశీస్సులతో తనకు పోటీ చేసే అవకాశం వచ్చిందని, ప్రజలు ఆశీర్వదించాలని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రివ్యూలో భాగంగా విద్య, వైద్యం, సాగునీటి రంగంపై మక్తల్ ప్రాంతవాసులు ఎదుర్కొంటున్న సమస్యల్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో ప్రస్తావించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధి కొరకు దాదాపుగా నలభై కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం నుండి తీసుకొచ్చానని తెలిపారు. ఈ విధంగా మక్తల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను తాపత్రయపడుతుంటే కొందరు తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం తాను కట్టుబడి ఉన్నానని, అందరు కలిసి వచ్చి విలువైన సూచనలు, సలహాలు అందించి ఈ ప్రాంతం కోసం కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నేతలు లక్ష్మారెడ్డి, చంద్రకాంత్‌గౌడ్, మండల అధ్యక్షుడు గణేష్‌కుమార్, కోళ్ళ వెంకటేష్, గడ్డంపల్లి హనుమంతు, సూరయ్యగౌడ్, వల్లంపల్లి లక్ష్మణ్, శ్రీనివాస్, ఆడెం శ్రీనివాస్, గడ్డంపల్లి రమేష్, రాజేందర్ పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యమే లక్ష్యం

- మానవతా ధృక్పథంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి
- వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఓ వరం..
- సిల్వర్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో బృంగి ఆసుపత్రి సౌజన్యంతో వైద్య శిబిరం
- నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి

కల్వకుర్తి, జూలై 07 ప్రభాతవార్త: నేటి సమాజంలో అనేక రోగాలతో సతమతమవుతూ ఇబ్బందులు పడుతున్న ప్రజల ఆరోగ్యాలను సురక్షితంగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలో సిల్వర్ జూబ్లీక్లబ్ ఆధ్వర్యంలో బృంగి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. వైద్య శిబిరానికి చికిత్స నిమిత్తం వచ్చిన రోగులకు నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణలు వైద్యులు కావడంతో వైద్య పరీక్షలు నిర్వహించి ప్రజల ఆరోగ్య సమస్యలను పరీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వైద్యులు మానవతా ధృక్పథంతో ముందుకు సాగి పేద ప్రజల ఆరోగ్య సమస్యలను సాధ్యమైనంత వరకు న్యాయం చేసే విధంగా ముందుకు సాగాలని వారు సూచించారు. సిల్వర్‌జూబ్లీక్లబ్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం పేద ప్రజలకు వరంలాంటిదని, పేద ప్రజలకు ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తితే వైద్యం చేయించుకోలేని నిస్సాహాయ స్థితిలో ఉన్న ప్రజలకు వైద్య శిబిరాలతో వైద్యం చేయించుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, దీంతో పేద ప్రజల ఆర్థిక స్థోమతకు ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందుతాయని ఆయన పేర్కొన్నారు. బృంగి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ శిరిష్‌కుమార్ -మిగతా4లో..

వైద్య శిబిరంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ఎంపీ మల్లురవి

కొండారెడ్డిపల్లికి మహర్దశ

- రూ.21కోట్లతో రోడ్డు విస్తరణ పనులకు భూమి పూజ
- రూ.2.50కోట్లతో పాలశీతలీకరణ కేంద్రం ఏర్పాటుకు శంకుస్థాపన
- పాల్గొన్న ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి

వంగూరు, జూలై 07 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లి గ్రామ రూపు రేఖలు మారనున్నాయి. సీఎం స్వగ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పర్చేందుకు ఎంపీ, ఎమ్మెల్యేలు, నాయకులు ఎంతో కృషి చేస్తున్నారు. హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉన్న కొండారెడ్డిపల్లి గేటు నుంచి గ్రామం వరకు నాలుగు లైన్ల రహదారితో పాటు మధ్యలో డివైడర్ ఏర్పాటు, హైమాక్స్ లైట్ల ఏర్పాటు కోసం రూ.21కోట్లను మంజూరు చేశారు. ఆదివారం నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్, సీఎం సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డిలతో కలిసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కొండారెడ్డిపల్లి గ్రామంలో పాడి రైతులకు ఉపయోగపడే విధంగా, పాడి సంపదను పెంపొందించే విధంగా పాలశీతలీకరణ కేంద్రాన్ని రూ.2.50కోట్లతో నిర్మించేందుకు భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మల్లురవి మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంత ముద్దుబిడ్డ, కొండారెడ్డిపల్లి గ్రామ నివాసి ఎనుముల రేవంత్‌రెడ్డి అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పర్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అచ్చంపేట నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతం కావడంతో ఈ ప్రాంతంలో జీవిస్తున్న ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా వారి సమస్యలను పరిష్కరించేందుకు -మిగతా4లో..

ఎంపీ, ఎమ్మెల్యేలకు స్వాగతం పలుకుతున్న అధికారులు, గ్రామస్తులు

లోక కళ్యాణార్థ పూజల్లో

ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- ఆధ్యాత్మిక కార్యక్రమాలతోనే పుణ్య ఫలం
- స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి సరిత

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై07 ప్రభాతవార్త: లోక కళ్యాణార్థ పూజల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఓనగర్ కాలనీ సమీపంలోని యాగశాలలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ ఆయుతచండి హోమాన్ని శ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించారు. విశ్వశాంతి కోసం నిర్వహించే ఆయుతచండి హోమ కార్యక్రమానికి ఎమ్మెల్యే దంపతులు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి సరితలు ముఖ్య అతిథులుగా హాజరు కావడంతో అర్చకులు వారిని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికి తీసుకొచ్చిన పట్టువస్త్రాలను అర్చకులకు ఎమ్మెల్యే దంపతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతం సమృద్ధిగా వర్షాలు కురువాలని, ఈ ప్రాంతమంతా కూడా ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందాలనే సదుద్ధేశ్యంతో శ్రీ కృష్ణ ఆయుతచండి హోమాన్ని ఏర్పాటు -మిగతా4లో..

ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలుకుతున్న అర్చకులు

మృత్యువులోనూ వీడని బంధం

- ఆర్టీసి డ్రైవర్ నిర్లక్ష్యం అతివేగం వల్లే ప్రమాదం
- అన్నదమ్ముల ప్రాణాలు గాలిలో కలిసిన వైనం

కోయిల్‌కొండ,జులై 07 ప్రభాతవార్త : ఆర్టీసి డ్రైవర్, అతివేగం, అజాగ్రత్తతో బస్సును నడపడంతో సొంత అన్నదమ్ముల ప్రాణాలు గాలిలో కలిసిపోయిన సంఘటన ఆదివారం మండలంలోని పారుపల్లి ప్రధాన రహదారిపై చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన మొగులయ్య యాదవ్, లక్ష్మయ్య యాదవ్ వీరి ఇరువురు సొంత అన్నదమ్ములు. బతుకు దెరువు నిమిత్తం వీరు జిల్లా కేంద్రంలో కూలీ పనులు చేస్తూ జీవనం గడిపేవారు. వారు ఆదివారం ఉదయం సొంత గ్రామమైన బూరుగుపల్లి గ్రామానికి చేరుకొని వరినాటు వేయడానికి భూమిని సిద్ధం చేసి అన్నదమ్ములిద్దరూ ద్విచక్ర వాహనంపై మహబూబ్‌నగర్ తిరుగు పయనం అవుతుండగా మహబూబ్‌నగర్ నుంచి మద్దూరు వెళ్తున్న టిఎస్06 జడ్ 0172 ఆర్టీసి బస్సు డ్రైవర్ అతివేగంతో, అజాగ్రత్తతో బస్సు నడుపుతూ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారిని ఢీకొట్టడంతో సొంత అన్నదమ్ములు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. చావులోనూ అన్నదమ్ముల బంధం వీడలేదు. మొగులయ్యకు ఇద్దరు కూతుళ్లు, లక్ష్మయ్యకు కూతురు, కుమారుడు ఉన్నారు. మరణవార్త విన్న కుటుంబ సభ్యులు బోరున విలపిస్తూ రోదిస్తుంటే చూపరులు సైతం కంటతడి పెట్టారు. నిరుపేద కుటుంబాలకు చెందిన మొగులయ్య, లక్ష్మయ్య కుటుంబాలను ఆదుకోవాలని గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. సభ్యులైన కేశవులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

మృతి చెందిన అన్నదమ్ములు

కోనేరును ఎలా పూడ్చేస్తారు

హిందువుల మనోభావాలు దెబ్బతీసే చర్యలు సహించం : ఎంపి డికె అరుణ

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 07 ప్రభాతవార్త : జడ్చర్లలోని పెద్దగుట్టపై పురాతన రంగనాయకస్వామి కోనేరు పూడ్చివేత ఘటనపై ఎంపి డికె అరుణ సీరియస్ అయ్యారు. అనుమతులు లేకుండా కోనేరు ఎలా పూడ్చేస్తారంటూ ప్రశ్నించారు. వెయ్యేళ్లకు పైగా చరిత్ర కలిగిన రంగనాయకస్వామి ఆలయంలో ఇష్టారీతిగా సొంత నిర్ణయం తీసుకొని చరిత్రను కనుమరుగు చేసే ప్రయత్నాలు సరికావని ఈ మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎంపి డికె అరుణ సిఐ ఆదిరెడ్డిని కోరారు. గుండం పూడ్చివేతపై సిఐతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పెద్దగుట్టపై నిబంధనలకు విరుద్ధంగా కూల్చేసిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఆదేశించారు. ఈ వ్యవహారంలో సంబంధం ఉన్న వారు ఎంతటి వారైనా వదలొద్దని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. హిందువుల మనోభావాలు దెబ్బతీయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతాం..

మాజీ జడ్పిటీసీ బాసు శామల హన్మంతు నాయుడు

గద్వాల ప్రతినిధి జులై 7 ప్రభాతవార్త: 2012 నుండి మేము బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నామని, పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా మేము బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతామని గట్టు మాజీ జడ్పిటిసి బాసు శామల హన్మంతు నాయుడు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కెసిఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామని బాసు శామల, బిఆర్ఎస్ సర్పంచుల సంఘంమాజీ అధ్యక్షులు హన్మంతునాయుడు అన్నారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, మరింత బలోపేతం చేస్తామని వారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గట్టు మండలంలో బిఆర్ఎస్ పార్టీకి 4500 ల మెజార్టీ వచ్చిందని ఆ ఓట్లతోనే ఎమ్మెల్యేగా కృష్ణమోహన్ రెడ్డి గెలవడం జరిగిందన్నారు. అదే విధంగా పార్లమెంటు ఎన్నికల్లో బలిగేర గ్రామంలో 400 ఓట్ల మెజార్టీ బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కు వచ్చిందని తెలిపారు.ప్రతి గ్రామంలో బిఆర్ఎస్‌కు కార్యకర్తలు,నాయకులు, అభిమానులు ఉన్నారు. గట్టు మండలంలో ప్రతి సారి మేము 5 వేల నుండి 10 వేల మెజార్టీ ఇస్తున్నాము అన్నారు. ప్రజలు, అతి త్వరలో జిల్లాకి కేటీఆర్, హరీష్ రావులువస్తున్నారని వారు తెలిపారు.త్వరలో జిల్లాలో ఉన్న బిఆర్ఎస్ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు వారు ప్రకటించారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు, ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. కేటీఆర్ ఆదేశాలతో నియోజకవర్గ ఇంచార్జిగా బాధ్యతలు నిర్వహిస్తామన్నారు. మీడియా సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పిటిసి బాసుశ్యామల,హనుమంతు నాయుడు బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతారు ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని న్యూహౌసింగ్ బోర్డు నందు బాసు హనుమంతు నాయుడు నివాసం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూనేను బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతామని ఎలాంటి పార్టీ మారడం లేదని అయన స్పష్టం చేశారు. కెసిఆర్, కేటీఆర్ ఆదేశాలతోనే ఈనిర్ణయం తీసుకున్నానని వారు మీడియాతో తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు మోనేష్, వెంకటేశ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మబోనాలకు ముహూర్తం ఖరారు

-23న వేడుకలు జరుపాలని గ్రామపెద్దల నిర్ణయం

సమావేశమైన గ్రామపెద్దలు

దేవరకద్ర,జులై 07 ప్రభాతవార్త: దేవరకద్రలో ఈ నెల 23న గ్రామదేవత పోచమ్మబోనాలు జరుపుకోవాలని గ్రామపెద్దలు ఆదివారం నిర్ణయించారు. ప్రతి ఏడాది అమ్మవారి ఉత్సవాలు ఎప్పుడు నిర్వహించాలని గ్రామపెద్దలు ముందుగా సమావేశమై నిర్ణయిస్తారు.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ పోచమ్మ బోనాల వేడుకలను ఎప్పుడు జరుపుకోవాలని స్థానిక శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో గ్రామపెద్దలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగాఅందరూ చర్చించి పండుగవిషయంలో ఈ నిర్ణయం తీసుకొన్నారు.అలాగే పోచమ్మ బోనాలకు ముందు గ్రామదేవతలు తాయమ్మ, కట్ట మీదిమైసమ్మల వేడుకలను కూడఎప్పుడు నిర్వహించాలని కూడఖరారు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు,యువకులు,అర్చకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కల్వకుర్తి, జూలై07 ప్రభాతవార్త: కల్వకుర్తి మున్సిపాలిటిలోని హనుమాన్ నగర్ కాలనికి చెందిన మాదమోని రమేష్ 2 రోజుల క్రితం ప్రమాదవశాత్తు ఛెక్‌పై నుంచి క్రింద పడటంతో తలకు తీవ్రంగా గాయమైంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలుసు కున్న కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. మృతుడి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా నిలుస్తామన్నారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీష్, గోరటి శ్రీనివాసులు, నాయకులు దున్న సురేష్, నవీన్ తదితరులు ఉన్నారు.

నివాళులు అర్పించిన ట్రస్ట్ చైర్మన్ సోమనాద్రి

ఇటిక్యాల జులై 7 ప్రభాతవార్త: మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన వడ్డే కవిత అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం విషయం తెలుసుకున్న శంకరమ్మ సేవాదళం ట్రస్ట్ చైర్మన్ సోమనాద్రి అక్కడికి చేరుకుని ఆమె భౌతిక కాయానికి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా భాదిత కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ చైర్మన్ సోతురాజు సోమనాద్రి అందజేశారు. వీరి వెంట బీచుపల్లి భాస్కర్, జాకీర్ పాషా, రాముడు, మద్దిలేటి, పెద్ద సవరన్న తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

మృతి చెందిన వాహిద్‌పాషా (ఫైల్)

మక్తల్,జులై 07 ప్రభాతవార్త: క్షణికావేశంతో గడ్డిమందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన యువకుడు హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు మక్తల్ ఎస్సై వై.భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు. మక్తల్ మండలం రుద్రసముద్రం గ్రామానికి చెందిన వాహిద్‌పాషా (26) గత కొంతకాలంగా మక్తల్ సహకార బ్యాంకులో తాత్కాలిక పద్ధతిన సహాయకుడిగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో మక్తల్‌కు చెందిన భారతి అనే యువతిని గత రెండేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకుని, మక్తల్‌లోనే అద్దె ఇంట్లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే ఈనెల 5న భార్యాభర్తల మధ్య చిన్నపాటి గొడవ జరగడంతో మనస్థాపానికి గురైన వాహిద్ పాషా క్షణికావేశంలో గడ్డిమందు తాగి ఆత్మహత్యా యత్నానికి ఒడికట్టాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతుడికి ఏడాది కుమార్తె ఉంది. వాహిద్‌పాషా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అప్పగించినట్లు ఎస్సై వై. భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు.

నూతన హైవే రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే

- కల్వకుర్తి నుంచి కుర్మిద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆదేశం

కల్వకుర్తి, జూలై 07 ప్రభాతవార్త: కల్వకుర్తి మున్సిపాలిటి మీదుగా నంద్యాల హైవే రోడ్డులో కుర్మిద్ద రోడ్డ వద్ద చేపడుతున్న పనులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. కుర్మిద్దతో పాటు ఇతర గ్రామాలకు వెళ్లే దారిలో నూతన హైవే పనులు చేపడుతున్నారని, రహదారిలో అండర్ పాస్ బ్రిడ్జి లేక ఓవర్ పాస్ బ్రిడ్జి లేకపోతే వాహనాల తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల ప్రజలు సూచించడంతో ఆదివారం రోడ్డు పనులను పరిశీలించారు. రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న సంబంధిత గుత్తేదారు, సంబంధిత అధికా రులతో ఫోన్‌లో మాట్లాడి వాహనాల తీవ్రత దృష్ట్యా ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంటున్నందున అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేప ట్టాలని ఆదేశించారు.కార్యక్రమంలో మాజీ జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, నాయకులు దామో

రోడ్డు పనులను పరిశీలించి అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

దర్‌గౌడ్, శేఖర్, రవీందర్, విజయ్‌భాస్కర్, బొల్గం జంగయ్య, లక్షపతి, శివ, సుభాని తదితరులు ఉన్నారు.

తిరుచ్చివాహనంపై ఊరేగిన శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి వారు

దేవరకద్ర,జులై 07 ప్రభాతవార్త: జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భం గా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను ధక్షిణకట్ట వరకు నిర్వ హించారు. అక్కడ కూడ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది.ఈ సేవను చూసి భక్తులు భక్తిపార వశ్యంతో పులకరించిపోయారు.ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషే కాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు.అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు: మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరే గుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలు

మన్యంకొండలో తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న పురోహితులు

మూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఒ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మాయ్య, పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మొహరం పండగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

●మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి

మక్తల్,జులై 07 ప్రభాతవార్త: మొహరం ఉత్సవాలను ప్రజలంతా కలిసి మెలిసి భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి అన్నారు. మక్తల్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో హిం దూ, ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మొహరం పండగ సందర్భంగా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలంతా కుల మత లకతీతంగా ప్రశాంత వాతావరణంలో పండగలను జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ పరమతసహనంపాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించా రు. పీర్ల చావిడి దగ్గరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఉత్సవ కమిటి వాళ్లకు సూచించారు. పీర్ల చావిడీల వద్ద నిర్వా హకులతో పాటు వాలంటీర్లనునియమించాలని సూచించారు.ఎవరైనా అవాం ఛనీయ సంఘటనలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకో

మతపెద్దలతో మాట్లాడుతున్న ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి

వడం జరుగుతుందని హెచ్చరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుం డా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ డైవర్షన్‌తో పాటు, పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో హిందూ, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

దళిత హక్కుల సాధనకై ఎమ్మార్పీఎస్ ఉద్యమాలు

అమరచింత జులై 07 ప్రభాతవార్త: దళిత హక్కుల సాధన కోసం నిరంతరం ఎమ్మార్పీఎస్ ఉద్యమాలు చేస్తుందని అమరచింత మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా ఆయన జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా జండా కట్ట దగ్గర ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకు న్నారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ, దళిత హక్కుల కోసం గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం నిరంతరం ఉద్యమాలు చేస్తు న్న కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. ఎన్నికలె దళితుల ఓట్లు దండుకోవడానికి ఎస్సీ వర్గీకరణ చేస్తానని గతంలో నరేంద్ర మోడీ హామీ ఇచ్చిన ఇప్పటివరకు ఎస్సీ వర్గీకరణ చేపట్టకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయంగా, ఆర్థికంగా వెనుక బాటు గురవుతున్న దళితులకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ చేపట్టి మాదిగలకు న్యాయం చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు

మాట్లాడుతున్న మండల అధ్యక్షులు అరుణ్ కుమార్

ఉద్యోగాలలో ఎస్సీ యాదిగలకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.నిరుద్యోగుల కోసం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చి ఉపాధి అవకాశాలుకల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వం చేశారు. అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాసన్న,శ్యామ్, ప్రకాశం,పెద్ద బాలరాజ్,దేవరాజ్, కురుమన్న, డిసి దామోదర్, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

ఆత్మకూర్ జులై 07 ప్రభాతవార్త: ఉమ్మడి రాష్ట్రంలో ఏబిసిడిల వర్గీకరణ ధ్యేయంగా ఏర్పడినటువంటి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక వేడుకలను ఆదివారం రోజు ఆత్మకూరు పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యం లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు అజపాక లక్ష్మణ్ మాట్లాడుతూ గడిచిన 30 సంవత్సరాలుగా మాదిగలా హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ అని ఆయన పేర్కొన్నారు. గతంలో దళితులకు ఏ మాత్రం రాజకీయ అవగాహన లేకున్నా ఉన్న తరుణంలో మందకృష్ణ మాదిగ ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ ద్వారా రెండు తెలుగు రాష్ట్ర రాష్ట్రాలలో దళితులు రాజకీ యంగా ఎదగడమే కాకుండా ఏబిసిడి వర్గీకరణ కోసం అహర్నిశలు పోరా

దుతున్న మందకృష్ణ మాదిగకు అండగా నిలబడడం ద్వారానే ప్రస్తుత దేశ ప్రధాని నరేంద్ర మోడీ సైతం ఏబిసిడి వర్గీకరణ సధ్యమేనని ప్రకటించడం మందకృష్ణ మాదిగవిజయంగా ఆయన పెర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలతో పాటుగా వ్యవస్థాపక అద్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను కూడా ఘనంగా జరుపుకుంటున్నట్లుగా ఆయన వెల్లడించారు. అనంతరం ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని రోగులకు పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాసన్న, జానకి, రాములు, గాలి పంపు శ్రీనివాసులు ,ఎనుముల అనిల్ కుమార్ తదితరులతో పాటుగా పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభినందన సభకు ఎంపి డికె అరుణమ్మ రాక

●నేడు మక్తల్‌లో భారీ ర్యాలీ

మక్తల్ టౌన్, జులై07 ప్రభాతవార్త: పట్టణంలోని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. కొండయ్య ఇంట్లో బిజెపి పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని నేడు ఉదయం నిర్వ హించబోయే అభినందన సభకు పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణమ్మ విచ్చేయనున్నారు. ఆమెకు ఘనంగా స్వాగతం పలికేందుకు 7 మండలాల్లోని బిజెపి పార్టీ బూత్‌స్థాయి అధ్యక్షులు విధిగా పాల్గొనే విధంగా తమతో పాటు వార బూత్‌లోని బిజెపి కార్యకర్తలను తీసుకొచ్చి మక్తల్‌లోని నల్లజానమ్మ దేవాలయం నుండి భారీ ర్యాలీ ప్రారంభమై పాతబజార్ వీదుల గుండా వెళ్లి అంబేద్కర్ చౌర స్తాకు చేరుకుని డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తరువాత శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలుచేసి సంగంబండలోని ద్వారకా ఫంక్షన్ హాల్‌కు 11.30 గం.లకు చేరుకుంటారని తెలిపారు. కార్యక్రమానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద మొత్తంలో హాజరై అభినందన సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య, బంగ్ల లక్ష్మీకాంత్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ కర్నెస్వామి, రాజశేఖర్‌రెడ్డి, కల్లూరి నాగప్ప, సోమశేఖర్‌గౌడ్, దేవరింటి నర్సిమ్మరెడ్డి, క్యామ భాస్కర్,అశోక్,హరీష్,రమేష్,ఆంజనేయులు, వావిళ్ళ నరెందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమావేశమైన బిజెపి నాయకులు

ఎన్టీఆర్ భవన్‌కు వెళ్లిన టిడిపి నాయకులు

ఎన్టీఆర్ భవన్లో టిడిపి నాయకులు

వనపర్తి టౌన్ జులై 07 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా నుండి, ఎన్టీఆర్ భవన్‌కు బయలుదేరిన తెలుగుదేశం పార్టీ నాగరకర్నూల్ పార్లమెంటు అధ్యక్షుడు బి.రాములు మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య యాదవ్ కొల్లాపూర్ తాలుకా ఇంచార్జ్ సుధాకర్ నాయుడు రెండు తెలుగు రాష్ట్రా లు, నాకు రెండు కళ్ళ లాంటివని చంద్రబాబు అన్నారు. తెలుగుజాతి ఐక్యమత్యంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని చెప్పారు. తెలుగు జాతి ఉన్నంతవరకు టిడిపి జెండా, రెపరెపలాడుతుందని పేర్కొన్నారు. తెలం గాణలో టిడిపి బలపేతం చేస్తామని ప్రకటించారు. ఏపిలో టిడిపి విజ యానికి తెలంగాణ టిడిపి శ్రేణులు పరోక్షంగా కృషి చేశారని తెలిపారు. ఎన్నికల గెలుపులో హైదరాబాదులో ఉన్న తెలుగు వారు కీలకమని చెప్పారు.వారందరికీ ధన్యవాదాలు చెప్పారు.తెలంగాణలో కూడా పార్టీని బలోపేతం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఆవుల శ్రీనివాసులు కొత్త గొల్ల శంకర్, గంధం కృష్ణయ్య, కాగితాల లచ్చన్న, అప్పయ్య పల్లి బాలయ్య,ఆవులనాగన్న,దేశీనరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం

ఉప్పునుంతల,జులై 07 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో బోధిస్తున్న ఉపాధ్యాయ సిబ్బందికి రెండు రోజులపాటు ఇంగ్లీష్ బోధనపై శిక్షణా కార్య క్రమాన్ని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆయా డివిజన్ కేంద్రాలలో నిర్వహిసు న్నట్లు మండల విద్యాధికారి రామారావు తెలిపారు. ఒకటి, రెండవ తరగతులకు బోధిస్తున్న ఉపాధ్యాయులకు ఆంగ్ల బోధనపై మెలకువలు నేర్పించేందుకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.ఈ శిక్షణ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నందున ఉపాధ్యాయులు సమయ పాలన తప్పనిసరిగా పాటించాలని ఉదయం 9.30 గం.ల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు తమ వెంట లంచ్ బాక్స్, నోట్‌బుక్, పెన్ను, వాటర్‌బాటిల్ తీసుకురావాలని సూచిం చారు.అచ్చంపేట డివిజన్ పరిధిలోని ఉప్పునుంతల మండలంలోని ఉపాధ్యా యులకు అచ్చంపేట బాలికలఉన్నత పాఠశాలలో శిక్షణ ఉంటుందని ఆయన వెల్లడించారు.శిక్షణ కాలంలో ఎటువంటి సెలవులు మంజూరు చేయబడవని అందరూ సకాలంలో శిక్షణకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రాయిచేడులో నెలకొన్న విద్యుత్ సమస్య

ఉప్పునుంతల,జులై 07 ప్రభాతవార్త: మండల పరిధిలోని రాయిచేడు గ్రామంలో గత పది నెలలుగా విద్యుత్ సమస్యతో సతమతమవుతున్న విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామంలో నెలకొన్న కరెంటు సమస్యలను పరిష్కారం కోసం గత సంవత్సరం సెప్టెంబరులో విద్యుత్ ఏఈకి విన్నవించుకోవడం జరిగిందని, నేటికీ ఆ సమస్యను పట్టించుకోవడం శోచనీయ మని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామంలో ఓల్టేజీ సమస్య కారణంగా గ్రామంలో విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, ఫ్రిడ్జ్‌లు, కూలర్లు పాడై పోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో 30 కెవి ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాల్సిందిగా విద్యుత్ ఏఈని కోరినట్లు వారు వివరించారు. నేటికీ సమస్య పరిష్కారం కాకపో వడంతో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తక్షణమే గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలని వారు అధికారులను కోరారు.

కోయిల్‌సాగర్‌లో పెరుగుతున్న నీటిమట్టం

దేవరకద్ర,జులై 07 ప్రభాతవార్త: జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్ సాగర్‌లో నీటిమట్టం క్రమేపి పెరుగుతుంది.జూరాల నుండి కోయిల్‌సాగర్‌కు రెండవ విడుత కృష్ణాజలాలు సరఫరా నిలిపివేశారు.ప్రాజెక్టులో ఆదివారం సాయంత్రం నాటికి 17.7 ఫీట్లకు చేరింది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది.

కర్నూల్ ఎంపీ నాగరాజుకు సన్మానం

కర్నూల్ ఎంపీ నాగరాజుకుసన్మానం చేస్తున్న గద్వాల ఉపాధ్యాయులు

గద్వాల ప్రతినిధి జులై 7 ప్రభాతవార్త: కర్నూల్ టీడీపీ పార్లమెంట్ సభ్యులు పంచలింగాల నాగరాజు ని ఆదివారం ఆయన నివాసం పంచలింగాలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఎస్.టి.ఎస్.ఎఫ్ ప్రెసిడెంట్‌పాల్వాయి లక్ష్మి నారాయణ, కొండాపురం ప్రతాప్, బుచ్చన్న, మేడికొండ ఈశ్వర్, కవి అవని శ్రీ, వీరేష్‌లు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న దృశ్యం

మక్తల్,జులై 07 ప్రభాతవార్త: ఇటీవల జరిగిన రాష్ట్ర,జాతీయ స్థాయి టగ్ ఆఫ్ వార్ పోటీల్లో మక్తల్ ఎస్సీ బాలికల హాస్టల్ బాలికలు పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించినట్లు టగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్య దర్శి బి.గోపాలం తెలిపారు. ఈనెల 3 నుండి 5 వరకు తమిళనాడు రాష్ట్రం లోని తిరుచ్‌గోడ్‌లో జరిగిన జాతీయ స్థాయి టగ్ ఆఫ్ వార్ క్రీడలలో తొమ్మిది మంది బాలికలు డి.నవిత, ఎస్.కవిత, డి.శ్రావణి, ఎం.శివమ్మ, ఎం. మౌనిక, డి.ప్రవంతి, వి.పాయల్, జి.అనుష, వి.లలిత పాల్గొని టగ్ ఆఫ్ వార్ ఫెడరే షన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు హరిశంకర్ గుప్తా చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందారని బి. గోపాలం తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం మక్తల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మక్తల్ సిఐ జి.చంద్రశేఖర్, ఎస్సై వై.బి.లక్ష్మిరెడ్డి, కృష్ణ,ఎస్సై ఎండి నవీద్ బాలికలను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయతూలు సాధించి క్రీడల్లో మంచి పేరు సంపాదించాలని వారు కోరారు.క్రీడాకారులకు అన్ని రకాలుగాప్రోత్సాహం అందించి, వారిలోని ప్రతిభ ను వెలికితీస్తున్న విశ్రాంత పిఈటీ బి. గోపాలంను ప్రత్యేకంగా అభినందించారు.

విద్యుత్ షాక్‌తో బర్రె మృతి

గద్వాల ప్రతినిధి జులై7 ప్రభాతవార్త: గద్వాల మండలం శెట్టి ఆత్కూర్‌కుచెందిన రైతు ఆలూరు బిసన్న బర్రె ఆదివారం విద్యుత్ షాక్‌తో చనిపో యింది. దీని విలువ లక్ష ఇరవై వేల రూపా యలు ఉంటుందని ఆయన తెలిపారు. లైన్ డ్

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

వెల్దండ, జూలై 07 ప్రభాతవార్త: మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన డిండి భాస్కర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. అదే విధంగా చెర్కూర్ గ్రామానికి చెందిన గొడుగు చంద్రయ్య ఆత్మహత్య చేసుకోవడంతో ఇరు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి పరామర్శించారు. గొడుగు చంద్రయ్య కుటుంబానికి వంశీచంద్‌రెడ్డి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, తాలూకా కిసాన్‌సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డిల ద్వారా అందించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు తక్కళ్లపల్లి శేఖర్, పుస్తకాల రాహుల్,ఎర్రశ్రీను ముదిరాజ్, శ్రీకాంత్‌రెడ్డి, రామచంద్రయ్యతో పాటు వెంకట్‌రెడ్డి, రమేష్ తదితరులు ఉన్నారు.

స్టేట్ ర్యాంకర్ సాధించిన విద్యార్థికి చేయూత

విద్యార్థినికి చెక్కు అందజేస్తున్న దృశ్యం

కల్వకుర్తిటౌన్, జూలై07 ప్రభాతవార్త: కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేదింటి ఆడబిడ్డ ఆదిలక్ష్మి హెచ్‌ఈసీ గ్రూపులో స్టేట్ ర్యాంక్ సాధించింది. కల్వకుర్తి పట్టణానికి చెందిన సిల్వర్ జూబ్లీ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి చింతల వెంకట రమణారెడ్డి, బృంగి విజయేందర్‌ల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరం కార్యక్రమానికి హాజరైన రూ.10వేల ఆర్థిక సహాయాన్ని ఎంపీ మల్లురవి,ఎమ్మెల్యేలు కసిరెడ్డినారాయణరెడ్డి, చిక్కుడు వంశీ కృష్ణల చేతుల మీదగా ఆదిలక్ష్మికి అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పేదరికాన్ని లెక్క చేయకుండా మంచిగా చదువుకొని కల్వకుర్తికి, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మంచి పేరు తీసుకొని రావడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. టాపర్‌కు సిల్వర్‌జూబ్లీ క్లబ్ తరుపున చేయూతనందించడం ఎంతో అభినందనియమని ఎమ్మెల్యే కొనియాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్‌ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, నాయకులు తదితరులు ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో సబ్‌స్టేషన్ ఆపరేటర్‌కు గాయాలు

-మెరుగైన వైద్య సేవల కోసం హైదరాబాద్‌కు తరలింపు

ప్రమాదంలో గాయపడిన నసీరుద్దిన్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 07 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని పుల్జాల సబ్ స్టేషన్‌లో ఆదివారం విధులు నిర్వర్తిస్తున్న సబ్‌స్టేషన్ ఆపరేటర్ మొహమ్మద్ నసీరుద్దిన్ మరమ్మత్తు పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదా ఘాతానికి గురయ్యాడు. ప్రమాదంలో నసీరుద్దిన్ కుడిచేయి పూర్తిగా కాలిపో యింది. సబ్‌స్టేషన్ పక్కన గల రైతులు గుర్తించి నసీర్‌ను చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రం లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ గోపాల్ వచ్చి ప్రమాదంలో గాయపడిన నసీర్‌ను గుర్తించి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవల కోసం హైదరాబాద్‌కు తరలించాలని సూచించడంతో హైదరాబాద్‌కు మెరుగైన వైద్య సేవల కోసం తరలించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర నాయకులు లక్ష్మికాంత్‌రెడ్డి

ఆత్మకూర్ జులై 07 ప్రభాతవార్త: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మఖ్తల్ నియోజకవర్గం లోని మెజారిటీ స్థానిక సంస్థల ఎన్నికలను కైవసం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మికాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రోజు ఆత్మకూరు మండలంలోని తిప్పడంపల్లి గ్రామంలో జరిగిన బిజెపి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి డికే అరుణమ్మ గెలుపు కోసం శ్రమించిన కార్యకర్తలను అభినందించారు. ప్రారంభ స్థానిక సంస్థలు ఎన్నికల్లో గ్రామాలలో మెజారిటీ ఎంపీటీసీ సర్పంచులను గెలుచుకుని మఖ్తల్ నియోజకవర్గంలో బిజెపి సత్తా చాటాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ అండదండలతో అభివృద్ధి చేసేందుకు తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల ముందు ఇచ్చినవాగ్దానాలను నెరవేర్చెందుకు బిజెపి కార్యకర్తలు విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించి గ్రామస్థాయి నుండి పోరాటాలను ఉదృతం చేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు.సోమవారం రోజు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మకు మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో ప్రత్యేక సన్మాన సమావేశం ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఉమ్మడి ఆత్మకూరు మండలం నుండి కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపినాయకులు అశ్వినికుమార్,రాజు,అనిల్ కుమార్‌గౌడ్, రేచింతల శ్రీనివాసులు ఎద్దులరాజు తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

మాజీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి మనువరాలు నామకరణ మహోత్సవంలో పాల్గొన్న నాయకులు

గద్వాల ప్రతినిధి జులై 7 ప్రభాతవార్త: ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ బిజెపి రాష్ట్ర నాయకులు చెట్టుకింది సంగాల అయ్యపు రెడ్డి ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని సాయి తిరుమల ఫంక్షన్ హలో గద్వాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి మనువరాలి నామకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వాదం చేశారు. నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో వర్దిల్లాలని దీవిస్తూ చిన్నారి తల్లిదండ్రులు,చిన్నారి తాత గడ్డం కృష్ణారెడ్డి కిశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూరు నాయకులు కాంగ్రెస్ మామిళ్ల పల్లి విష్ణువర్దన్ రెడ్డి, గద్వాల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు, రమ్య జిన్నింగ్ మిల్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి, మల్దకల్ మండల మాజీ జడ్పిటిసి ప్రభాకర్‌రెడ్డి , మాజీ ఎంపిపి బిజ్జారం సత్యరెడ్డి, మీర్జాపురం రామచంద్రారెడ్డి, గద్వాల పట్టణ బీజేపీఎం నాయకులు మహేశ్ నాయుడు తదితరులు ఉన్నారు.

ప్రజా సేవకే జీవితం అంకితం

◆దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట జులై 7 ప్రభాతవార్త: ప్రజాసేవకే నా జీవితం అంకితమని ప్రజా సేవలో ఎప్పుడు ముందుటానని రాజకీయంలో గెలుపు ఓటములు సహజ మేనని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో ఎంపిపి, జడ్పిటిసిల పదవి కాలం పూర్తి అయిన సందర్భంగా కనిమెట్ట జంగమయపల్లి గ్రామస్తుల ఆధ్వర్యంలో ఎంపిపికి ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్యాతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆల మాట్లాడుతూ కనిమెట్ట పాతజంగామయపల్లి గ్రామాల మధ్య బ్రిడ్జిని నిర్మించి ఇరు గ్రామాల చిరకాల వాంఛ తీర్చనని అందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. మంచిది చేసేవారు ఎవరైనా స్వాగతించాలని కోరారు. పది సంవత్సరాలు మనం చేసిన అభివృద్ధి ఇంకా అలాగే ఉందని ఎ గ్రామానికి వెళ్లిన మనంచేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ వచ్చింది కష్టాలు వచ్చాయని అన్నారు. బిఆర్ఎస్ అధికారాలు ఉన్న ప్పుడు ఎ ఒక్క నిమిషం కరెంట్ పోయేది కాదని ఇప్పుడు మాటిమాటికి కరెంట్ పోయి కరెంట్ కష్టాలు వచ్చాయని పేర్కొన్నారు. పది ఏండ్లు అధికారంలో ఉంటే ఎ ఒక్క చెరువు ఎండకుండా నిండుగా నీళ్లు నింపినమని గుర్తు

మాట్లాడుతున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మాజీ ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గ్రామస్తులు

చేశారు. కనిమెట్ట గ్రామానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. అలాగే పాత జంగమయపల్లి గ్రామాన్ని గ్రామపంచాయతీ చేశామని మీ ఊరు మీ పాలన మీ ముందుకు తీసుకోచ్చామని చెప్పారు. కొత్తకోట మండలంలో ఎంపీపీ సేవలు గొప్పవని ఆమె అందరికి ఆదర్శంగా పని చేసిందని ఆమె సేవలను కొనియాడారు. 10 ఏండ్ల కాలం అధికారంలో ఉండి దేవరకద్ర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని, దేవరకద్ర ఎమ్మెల్యే గా చేసిన అభివృద్ధి 10 కాలాల పాటు గుర్తుంటుందని, జంగమయపల్లి బిడ్జ్ పూర్తయినందుకు సంతోషంగా ఉందని మాజీ ఎమ్మెల్యే ఆల అన్నారు. ప్రజా సేవకుపదవి విరమణ ఉండదు భవిష్యత్ లో మరింత ఉన్నత పదవులు అనుభవించి ప్రజలకు సేవ చెయ్యాలని ఆకాంక్షించారు. కనిమెట్ట జంగమయపల్లి గ్రామస్తుల చిరకాల కోరిక అయిన బిడ్జ్ మంజూరు చేసి నిర్మాణం చేయించినందుకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి కనిమెట్టజంగమయపల్లి గ్రామస్తులు కలిసిశాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వామన్ గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, వైస్ ఎంపీపీ వడ్డె శ్రీనివాసులు, బాలరాజు, పరమేష్, బాబు, రాంచంద్రయ్య యాదవ్, మన్యం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

వనపర్తి టౌన్ జులై 07 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలో కర్రెమ్మ గుడి దగ్గర జులై 7ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గంధం గట్టయ్య మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అంటరానితనం అసమానతలు రుపుమాపుటకై ఆత్మగౌరవం హక్కులకై నినదిస్తూ ఏర్పాటు చేసినదే దండోరా ఉద్యమం ఆత్మగౌరవం హక్కులకై పోరాడుతూనే 59 ఉపకులాల ప్రజల హక్కులకై ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చేపట్టి నేటికి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా వనపర్తి కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందని అలాగే ప్రతి గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మాన్యశ్రీ, మందకృష్ణ మాదిగ జన్మదినం ఒకేరోజు రావడం చాలా ఆనందరంగాఉందని అన్నారు. అందులో భాగంగా కేక్ కటింగ్ చేయడం జరిగిందని అన్నారు. ఒకప్పుడు కులం పేరు చెప్పుకోవాలంటేనే సిగ్గు పడుతున్న ఈ సమాజంలో ఈ రోజు ఈ సమాజంలో మాదిగ ప్రజలు కులం పేరు చెప్పుకునే స్థాయికి ఎదిగారంటే అది కేవలం మందకృష్ణ మాదిగ గారి పుణ్యమేఅని అన్నారు.ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చేపడుతూనే వృద్ధులకు, వికలాంగులకు, పెన్షన్లు పెంచుటకు మందకృష్ణ మాదిగ గారి కృషి వెలకట్టలేనిది. అదేవిధంగా గుండె జబ్బుల పిల్లలకై హైదరాబాదులో భారీ ఎత్తున ఉద్యమం చేపట్టి ఆనాటి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గుండె జబ్బుల పిల్లల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆరోగ్యశ్రీ పథకం వచ్చేందుకు మందకృష్ణ

పార్టీ ఆవిర్భావ వేడుకలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మాదిగగారె ఎనలేని కృషి చేశారు.ఈ రోజు ఈ ప్రైవేట్ హాస్పిటల్‌లో ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేద ప్రజలకు సేవలు వర్తిస్తున్నా యంటే అది కేవలం మందకృష్ణ మాదిగ గారి పుణ్యఫలమే అని అన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలుమందకృష్ణ మాదిగ గారికి ఎంతో కాలంగా రుణపడి ఉన్నామని అన్నారు. తదనంతరం ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మిత్ర బృందం ఎమ్మార్పీఎస్ నేపథ్యం మాదిగ దండోరా చేసిన సంక్షేమ పథకాలుఅమలు మీద తన మాట పాటతో అలరించారు. ఈ కార్యక్రమంలో గంధం నాగరాజు మాదిగ మహోజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్పి) వనపర్తి జిల్లాకోకన్వీనర్ కొమ్ము చెన్నయ్యమాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు,ఎండి బాలమియా, మైనార్టి సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, చుక్కసతీష్, టీసీ నాయకులు, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో మాజీ మంత్రి అరాచకం

ఆయన ఆగడాలను ప్రజలు మరిచిపోలేదు : టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎస్. వినోద్‌కుమార్

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 07 ప్రభాతవార్త: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అభివృద్ధి పేరిట నియోజకవర్గంలో చేసిన అవినీతి, అరాచకాన్ని ఇంకా ప్రజలు మరిచిపోలేదని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్‌కుమార్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఆదివారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యేపై మాజీ మంత్రి చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలి పారు. డబ్బులు తీసుకొని డబుల్ బెడ్ రూమ్‌లు అమ్ముకున్న చరిత్ర మీద న్నారు. డబుల్ బెడ్‌రూంలో జరిగిన అవినీతిని కప్పి పుచ్చుకోవడానికి మా కార్యకర్తలపై కేసులు పెట్టింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ట్యాంక్ బండ్ అభివృద్ధి పేరుమీద కోట్లాది రూపాయలను తిన్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు ఆర్భాటంగా పలు పనులకు శంకుస్థాపన చేశారని విమ ర్శించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నట్లు తెలిపారు మీ ప్లెక్సీలు తీయడం మాకు అవసరం లేదన్నారు.గతపదేళ్ల పాలనలో ప్రతిపక్షాల ప్లెక్సీలు

మాట్లాడుతున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎస్. వినోద్‌కుమార్

లేకుండా చేశారని ఆరోపించారు.ఎంపి ఎన్నికల్లో బిజెపి పార్టీతో బేరం కుదుర్చుకుని నియోజకవర్గంలో కేవలం 13 ఓట్లు సాధించుకున్నారని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులులక్ష్మణ్ యాదవ్, అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జె. చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జులై 10న డిమాండ్స్ డేను జయప్రదం చేయండి

◆సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 07 ప్రభాతవార్త: ఆదివారం సిఐటియు మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయంలో సిఐటియు ముఖ్య కార్యకర్తల సమా వేశం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధగాలన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ జులై 10న దేశవ్యాప్తంగా కార్మికుల కోరికల దినం డిమాండ్స్‌డే ను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రాలు నియోజకవర్గ కేంద్రాలు జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున కార్మిక వర్గంపాల్గొని ధర్నాలను జయప్రదం చేయాలని తెలి పారు. ప్రధానంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నేషనల్ మానిటైజే షన్ పైప్‌లైన్ రద్దు చేయాలని, బొగ్గు బ్లాక్‌లను వేలం వేయడం నిలుపుదల చేయాలని, కార్మికులందరికి సమాన వేతనం 26 వేల అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, 73 షెడ్యూల్ పరిశ్రమల జిఓలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ఆశ వర్కర్లకు పరీక్షరద్దు చేసి, కనీస వేతనాలు అమలు చేయాలని, అంగన్‌వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం,ఐకెపి విఓఎ, వైద్య ఆరోగ్య రంగంతో పాటు

మాట్లాడుతున్న కురుమూర్తి

వివిధ స్కీములో పని చేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ నెరవేర్చాలని కోరారు. విద్యుత్ సంస్థ లో పని చేస్తున్న ఆర్టిజెన్స్‌లందరిని అర్హతలను బట్టి ప్రమోషన్లు ఇవ్వాలని, తెలంగాణ మీ సేవ ఉద్యోగులకు జిఓ నంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు అమలు పరచాలని,మెడికల్ అండ్ సేల్స్ స్టేటరీ వర్కింగ్ రూల్స్ రూపొం దించాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఇందులో భవన కార్మిక సంఘం జిల్లా నాయకులు దమాయపల్లి వెంకటయ్య, యాదయ్య, రాములు, గోపాల్,వర్ధగాలన్న తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం మనందరి బాధ్యత

- ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

- యెన్నం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటిన ఎంపీ, ఎమ్మెల్యే

వెల్దండ, జూలై 07 ప్రభాతవార్త: సకల జీవకోటికి ప్రాణవాయువు అందించే చెట్లనుసంరక్షించుకోవడంతో మొక్కలను నాటి పెంచడం మనందరి బాధ్యత అని ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు అన్నారు. మండల కేంద్రంలోని యెన్నం ఆసుపత్రి ఆవరణలో హరితహరంలో భాగంగా ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ యెన్నం హరికాంత్‌రెడ్డితో కలిసి ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు వివిధ రకాల మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడటమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలతో పాటు కాలనీల్లో మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, సీఐ విష్ణు వర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా

ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటుతున్న దృశ్యం

అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, నాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్, సురేందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

నేడు జడ్చర్ల బంద్‌కు పిలుపు

మద్దతు ఇచ్చిన ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్

జడ్చర్ల,జులై 07 ప్రభాతవార్త: జడ్చర్ల రంగనాయకస్వామి గుట్టపై గుండాన్ని పూడ్చివేయడంతో గత రెండు రోజులుగా జడ్చర్ల పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. గుండం పూడ్చివేతపై ఎలాంటి నిర్ణయం లేకుండా అధికారులను సంప్రదించకుండా, ఆలయ కమిటీ పెద్దలు, ఎండోమెంట్ అధికారులను సంప్రదించకుండా ఏకపక్ష నిర్ణయంతో పట్టణానికి చెందిన రవితేజగౌడ్ పూడ్చివేయడాన్ని నిరసిస్తూ ఆందోళన నిర్వహించారు. ఈ మేరకు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే తహసీల్దార్ సత్యనారాయణరెడ్డి జడ్చర్ల సిఐ ఆదిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ క్రమంలో ఆదివారం పట్టణానికి చెందిన పెద్దలు, హిందూ సంఘాల ప్రముఖులు సమావేశం నిర్వహించి నిరసనలో భాగంగా సోమవారం జడ్చర్ల బంద్‌కు పిలుపునిచ్చారు. అందుకు జడ్చర్ల ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ మద్దతు పలికింది. ఇదే విషయమై మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ స్పందిస్తూ గుండాన్ని పూడ్చి వేయడంపై సీరియస్ అయ్యారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిఐ ఆదిరెడ్డికి సూచించారు.

ప్లాటు, నీటిసంపు గొడవలో ఒకరిపై దాడి.. కేసు నమోదు

లింగాల,జులై 07 ప్రభాతవార్త: మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో ఒకరిపై దాడి చేసిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అప్పాయిపల్లి గ్రామానికి చెందిన పర్వతాలుకు అదే గ్రామానికి చెందిన రామచంద్ర అనే వ్యక్తికి గత కొంతకాలంగా ప్లాట్లు, నీటిసంపు గొడవలు ఉన్నాయని తెలిపారు. ఈ విషయంపై మాట్లాడదానికి కాశీనాథం ఇంట్లో పర్వతాలు, కొంతమంది గ్రామస్తుల సమక్షంలో మాట్లాడడానికి కాశీనాథం తన ఇంటికి రమ్మని రామచంద్రని పిలిచాడు. పర్వతాలుకు, రామచంద్రుని మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో పర్వతాలు రామచంద్రను ముఖంపై కొట్టడంతో దెబ్బలు తగిలి తీవ్ర రక్తస్రావం జరిగింది.అనంతరం పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగన్‌మోహన్ తెలిపారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు

లింగాల,జులై 07 ప్రభాతవార్త: మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జగన్‌మోహన్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ గైడ్వాడ్ వైభవ్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో వారం రోజుల పాటు స్పెషల్ డ్రైవ్‌నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వాహనదారులు తమ వాహనాలకు నంబర్ ప్లేట్ ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నంబర్ ప్లేట్ లేకుండావాహనాలునడిపితేవాహనాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

వనపర్తి టౌన్ జులై 07 ప్రభాతవార్త: వనపర్తి పట్టణ కమిటీ సమావేశం ఆదివారం సిపిఐ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మన ఊరు మనబడి పేరుతో పనులు నత్త నడకగా సాగుతున్నాయని వారు ఆరోపించారు. విద్యార్థులకు అందజేయాల్సిన రెండు జతల యూనిఫాంలకు గాను ఒక జత యూనిఫామ్ మాత్రమే అందజేశారని. ఒక జత యూనిఫామ్ తో రోజు ఉతుక్కొని రాగలరా అని ప్రశ్నించారు. తక్షణమే మరొక జత యూనిఫామ్ విద్యార్థులకు అందజేయాలని వారు డిమాండ్ చేశారు.పాఠ్యపుస్తకాలు కూడా పూర్తిస్థాయిలో అందలేదని కొంతమంది విద్యార్థులకు గత సంవత్సరం విద్యా పాఠ్యపుస్తకాలను అందజేశారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు లేక చదువు కుంటు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 6500 కోట్లు విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంపై చిత్తశుద్ధితో తక్షణమే ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్య హక్కు చట్టాన్ని ప్రైవేటు విద్యాసంస్థలు అమలు చేయడం లేదని ప్రైవేటు విద్యాసంస్థల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలంటే విద్య హక్కు చట్టాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు జరపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ వనపర్తి డివిజన్ కన్వీనర్ వంశీ టౌన్ నాయకులు అరవింద్, చరణ్, గణేష్, సురేందర్, బన్ని, జస్వంత్, వి.చరణ్, భానుప్రకాష్, నాని తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ శ

క్లబ్ అధ్యక్షులు చింతల వెంకటరమణారెడ్డిని సన్మానిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

ప్రజా ఆరోగ్యమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సౌజన్యంతో వైద్యులు హాజరై పేద ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. అంతకు ముందుకు వైద్య శిబిర ప్రారంభోత్సవానికి విచ్చేసిన నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలను సిల్వర్‌జూబ్లీక్లబ్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. సిల్వర్ జూబ్లీక్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో అధ్యక్షులు చింతల వెంకటరమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి విజయేందర్‌రెడ్డిలను ఎంపీ, ఎమ్మెల్యేలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, నాయకులు మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, ఏజాస్, చంద్రకాంత్‌రెడ్డి, సంజీవ్‌కుమార్‌యాదవ్, అలీ, మట్ట వెంకటయ్యగౌడ్, గోళి సురేందర్‌రెడ్డి, పలువురు నాయకులు ఉన్నారు.

రోడ్డు విస్తరణకు, పాలశీతలీకరణ కేంద్ర నూతన భవనానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

కొండారెడ్డిపల్లికి మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక ప్రణాళికలు ఏర్పాటు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వంగూరు మండలంలో రహదారుల నిర్మాణం చేపట్టి మండలాభివృద్ధికై సీఎంను కోరడంతో సానుకూలంగా స్పందించి మండలాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు సీఎం సోదరులు కృష్ణారెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లురవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డిలను అధికారులు, గ్రామస్తులు స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పండిత్‌రావు, ఆర్‌ఆండ్‌బీ డీఈ నాగలక్ష్మి, పంచాయతీ రాజ్ ఏఈ మణిపాల్, నాయకులు కృష్ణారెడ్డి, హేమారెడ్డి, రాజారంగారావు, కాశన్నయాదవ్, చందు, అనిల్, శంకర్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

రంగనాయకస్వామి గుట్ట
పరిరక్షణ కమిటీ ఎన్నిక

జడ్చర్ల, జులై 7 ప్రభాతవార్త : జడ్చర్ల రంగనాయకస్వామి గుట్టపై గుండాన్ని పూడ్చి వేయడంతో జడ్చర్లలో గత రెండు రోజులుగా చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆదివారం జడ్చర్లకు చెందిన పుర ప్రముఖులు, గ్రామపెద్దలు, వివిధ పార్టీల నాయకులు, హిందూ సంఘాల నాయకులు పాతబజార్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద సమావేశం నిర్వహించారు. అనంతరం ఆలయ పరిరక్షణకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేశారు. జడ్చర్ల పట్టణానికి చెందిన కాల్వ రామ్‌రెడ్డి, బొమ్మల నాగరాజు, ఈటె శ్రీను, నరేష్ భారతి, సంతుచారి, శివకుమార్, ఎడ్ల భరత్‌గౌడ్, పి.నరసింహ, కె. శ్రీనివాస్, బాలరాజ్, శంకర్, శ్రీనివాస్‌యాదవ్, కిరణ్, విక్కి, శివ, రఘు, బాలుగౌడ్, మురళీకృష్ణ, ఎడ్ల రఘువంశీగౌడ్, యాదగిరి యాదవ్, ఎన్. బాలరాజ్, టి.రాఘవేందర్, నర్రా ప్రతాపరెడ్డిలను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

రాధాకృష్ణను సన్మానిస్తున్న దృశ్యం

గోనెల రాధాకృష్ణకు సన్మానం

సాంస్కృతిక సంఘ సేవకులకు పురస్కారం

జడ్చర్ల,జులై 07 ప్రభాతవార్త : జడ్చర్ల పట్టణానికి చెందిన గోనెల రాధాకృష్ణకు సాంస్కృతిక సంఘ సేవకులకు పురస్కారం అందజేశారు. ఆదివారం గంగాపూర్ సమీపంలోని మలయాళ స్వామి లక్ష్మీనారాయణ ఆశ్రమంలో సాంస్కృతిక ఆధ్యాత్మిక ధార్మికభక్తి సామాజిక సాహిత్యంలో ఎనలేని సేవలు అందించిన బోనాల రాధాకృష్ణకు అవార్డు ప్రధానం చేశారు. కళాభిమానులుగా కళాకారుడుగా కళా సేవకుడిగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ సమాజంలో తన సేవలు అందిస్తున్నందుకు పరమానందగిరిస్వామి రాష్ట్ర తెలంగాణ జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు కసిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో జాతీయ సాహిత్య పరిషత్ ఉమ్మెతల మహేశ్వర్ పద్మలీల కిరణ్‌మై కమిటి సభ్యులు పాల్గొన్నారు.

రేపు పాలమూరుకు
సీఎం రేవంత్‌రెడ్డి

మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహ, చిత్రంలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లురవి

(మొదటి పేజీ తరువాయి)

సాగునీటి శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్, వనపర్తి ఇంఛార్జి కలెక్టర్ బదావత్ సంతోష్, వనపర్తి ఇంఛార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్‌లు హాజరయ్యారు. సమావేశంలో ముందుగా సాగునీటి ప్రాజెక్టులపై చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఉమ్మడి జిల్లాలో అభివృద్ధికి, పెండింగ్ సమస్యలపై చర్చించి నివేదించేందుకు అందరి అభిప్రాయాలు తీసుకొని ముఖ్యమంత్రికి వివరించేందుకు సమావేశంలో చర్చించినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో 2004,05 సంవత్సరం నుండి ఇప్పటివరకు మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌లు గత ప్రభుత్వాలు పనులు నిర్లక్ష్యం చేశారని, పట్టించుకోలేదని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులపై చర్చించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం మహబూబ్‌నగర్, నారాయణపేట, వికారాబాద్, నాగర్‌కర్నూల్, నల్గొండ 6 జిల్లాలోని 19 నియోజకవర్గాలు, 71 మండలాలలోని 12 లక్షల 30 వేల ఎకరాలకు నీరందించేందుకు పారిశ్రామిక సంస్థలకు నీరు సరఫరాకు హైద్రాబాద్ నగరంతో సహా 1226 గ్రామాలకు నీరు సరఫరాకు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రతిపాదించినట్లు తెలిపారు. పర్యావరణ అనుమతులు లేకుండా మొదటి దశలో త్రాగునీటి సరఫరాకు ఈ పథకం పనులు ప్రారంభించినట్లు వెల్లడించారు. పర్యావరణ అనుమతులతో పాటు ఎత్తిపోతల పథకంను పూర్తి చేయాలని పలువురు ప్రజా ప్రతినిధులు సూచించారు. పాలమూరు ఎత్తిపోతల పథకంలో భాగంగా నార్లాపూర్, వట్టెం, కరివెన, ఏదుల రిజర్వాయర్ పనులు దాదాపు పూర్తి చేసినట్లు తెలిపారు. ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు 60 శాతం పూర్తయినట్లు, మిగతా రిజర్వాయర్ పనులు 95 శాతం పంపుహౌజ్ పనులు 80 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. ఉదండాపూర్ రిజర్వాయర్‌కు సంబంధించి ఆర్‌అండ్‌ఆర్ పూర్తి చేయాలని సమావేశంలో కోరారు. ప్రాజెక్టు ప్రతిపాదిత వ్యయం 35,200 కోట్ల రూపాయలలో నుండి 55 వేల కోట్ల రూపాయలకు పెరిగిందని మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను కూడా పూర్తి చేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే కోరారు. పాలమూరు ఎత్తిపోతల పథకం శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుండి రోజు రెండు టిఎంసిలకు 60 రోజులు నీటిని తోడిఎత్తి పోయాలని, డిండికి ఏదుల, లేదా వట్టెం ద్వారా కాకుండా 1/2 టీఎంసిని శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి తీసుకుంటే రోజు రెండు టిఎంసిలు వస్తాయని సూచించారు. ప్రాజెక్టులకు సంబంధించి చేయాల్సిన పనులు, ప్రతిపాదిత వ్యయం బడ్జెట్ గురించి నివేదిక రూపొందించాలని సమావేశంలో పాల్గొన్న ఎంపి మల్లురవి, పలువురు ప్రజా ప్రతినిధులు సూచించారు. అదేవిధంగా ప్రతి నియోజకవర్గంలో స్టోరేజికి 4,5 టిఎంసిల రిజర్వాయర్‌లు నిర్మించాలని, ఇందుకు భూమి వ్యయం పెరుగుతున్నందున భూసేకరణ పనులు త్వరగా చేయాలని సూచించారు. వైద్య రంగంలో మండలంలో ఉన్న పిహెచ్‌సిలను అప్‌గ్రేడ్ చేయాలని, ఆసుపత్రులలో మౌలిక వసతులు కల్పించాలని, క్యాడర్ స్ట్రెంత్ పూర్తిగా మంజూరు చేయాలని సూచించారు. ఆసుపత్రులలో సిటి స్కాన్, ఎక్స్‌రే, శానిటేషన్, సెక్యూరిటీ అన్ని పరీక్షలు నిర్వహించేలా చూడాలని శాసనసభ్యులు కోరారు. విద్యకు సంబంధించి అన్ని విద్యా సంస్థలు ముఖ్యంగా కెజిబివిలలో త్రాగునీరు, వాష్‌రూంలు, డైనింగ్, సెక్యూరిటీ, పారిశుద్ధ్యం వసతులు కల్పించాలని అన్నారు. తమ నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. విద్యతో పాటు నైపుణ్య శిక్షణ అవసరం అని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి అన్నారు. నైపుణ్య అభివృద్ధి, మహిళా సాధికారత దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రులను, విద్యా సంస్థలను కలెక్టర్‌లు తప్పని సరిగా సందర్శించాలని అన్నారు. వైద్యారోగ్య శాఖ ఆసుపత్రుల నియంత్రణ అథారిటీగా పని చేయాలని పేద రోగులకు సేవలు అందించేలా పని చేయాలని అన్నారు. ఉమ్మడి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఎంతో అవకాశం ఉందని అన్నారు. సమావేశంలో మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, నారాయణపేట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, సాగునీటి శాఖ మహబూబ్‌నగర్ సిఈపివి రమణారెడ్డి, ఎస్ఈ చక్రధరం, ఎస్ఈడి శ్రీనివాస్, నాగర్‌కర్నూల్ సి.ఈ విజయభాస్కర్‌రెడ్డి, ఎస్ఈ ఏఎస్ఎన్ రెడ్డి, వనపర్తి సిఈ రఘునందన్‌రావు, ఎస్ఈ శ్రీనివాసరావు, సత్యశీలరెడ్డి, మహబూబ్‌నగర్ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.జీవన్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.కె. కృష్ణ పాల్గొన్నారు.

హాజరైన ఎంపి మల్లురవి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, శంకరయ్య, రాజేష్‌రెడ్డి,వాకిటి శ్రీహరి, జి. మధుసూదన్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, పర్ణికారెడ్డి, వంశీకృష్ణ ,మేఘారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

పాల్గొన్న కలెక్టర్లు విజయేందిర బోయి, బదావత్ సంతోష్, వనపర్తి ఇంఛార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, పేట అదనపు కలెక్టర్ మయాంక్

కమిషనర్ సార్ పట్టించుకోరా..

- జడ్చర్లలో విచ్చలవిడిగా శునకాల స్వైరవిహారం
- ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు

జడ్చర్ల, జూలై 7, ప్రభాతవార్త ః కుక్కుల దాడిలో చిన్నారులకు గాయాలు..వీధి కుక్కుల దాడిలో విద్యార్థికి గాయాలు ఇలాంటి వార్తలు నిత్యం వింటూనే ఉన్నాం..అయినా అధికారుల్లో చలనం లేదు..మూడురోజుల కిందట హైదరాబాద్‌లోని మియాపూర్ వద్ద కుక్కల దాడిలో ఆరేండ్ల బాలుడి మృత్యువాత పడ్డాడు. ఈఘటనతో అయినా అధికారుల్లో చలనం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు వాపోతున్నారు. కుక్కలు అనగానే ఇప్పుడు భయం పుట్టుకొస్తున్నది. జడ్చర్ల మున్సిపాలిటీలో శునకాలతో జనాలు ఇబ్బంది పడతున్నారు. పట్టణంలో పదుల సంఖ్యలో గుంపులుగా కుక్కలు సంచరిస్తూ జనాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. పిల్లలను బయటికి పంపాలంటే తల్లిదండ్రులు జంకుతున్నారు. ఆడుకోవడానికి, కిరాణం దుకాణాలకు చిన్న పిల్లలను పంపడానికి సైతం భయపడుతున్నారు. ఇప్పటికే చాలాసార్లు కుక్కల దాడిలో గాయపడ్డ ఘటనలు ఉన్నాయి. అయితే చాలా వరకు ప్రాణనష్టం జరిగేంత సంఘటనలు చోటుచేసుకోలేదు. అయితే పిల్లల విషయంలో తల్లిదండ్రులు సైతం జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. పిల్లలను ఒంటరిగా బయటకు పంపకుండా ఉంటే మంచిది. ఇటీవల జరిగిన పలు సంఘటనల్లో పిల్లలు వెళ్తున్న సందర్భంలోనే శునకాలు దాడి చేసినట్లు సీసీ పుటేజీల్లో కూడా రికార్డ్ అయింది. మున్సిపల్ అధికారులు వీధి కుక్కలను తరలించాలని కోరుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని కుక్కల బెడదను తొలగించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

వాకథాన్ విజయవంతం

జడ్చర్ల,జులై 07, ప్రభాతవార్త: జడ్చర్ల ఏగూర్ ప్రైమ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నిర్వహించిన వాకథాన్ కార్యక్రమం విజయవంతమైనట్లు హాస్పిటల్ నిర్వాహకులు డా॥ అంకిత్ తెలిపారు. జడ్చర్ల ప్లైవాక్ అసోసియేషన్ సహకారంతో దవాఖాన నుంచి కొత్త బస్టాండ్ వరకు నిర్వహించిన వాక్‌లో వందలాదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రన్‌లో పాల్గొన్న వారికి టీషర్ట్‌లు పంపిణీ చేశారు. నడక ప్రాధాన్యత వివరిస్తూ చేపట్టిన కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం వ్యాయామం, యోగా చేయాలని , కనీసం రోజులో గంటపాటు నడవాలని సూచించారు. ఆరోగ్యమే మహా భాగ్యమని ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు.

వాక్‌లో పాల్గొన్న యువకులు, పట్టణ ప్రజలు

పదవిలో లేకున్నా ప్రజాసేవలోనే..

జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య

జడ్చర్ల, జూలై7, ప్రభాతవార్తః ఆను ఏ పదవిలో లేకున్నా నిత్యం ప్రజాసేవలోనే ఉంటానని జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య అన్నారు. జడ్చర్లలోని సిగ్నల్ గడ్డ వద్ద అంబేద్కర్ చౌరస్తాలో వివిధ కుల సంఘాల నాయకులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెడ్పీ వైస్ చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో ఐదేండ్లు ప్రజలకు అందుబాటులో ఉండా సేవ చేశానని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కొంగలి మోహన్ రాజు, టైగర్ జంగయ్య, కొంగలి నాగరాజు, దగ్గుల బాలరాజు, కరాటే శ్రీను, వినోద్,మల్లేశ్,కొంగలి శ్రీకాంత్,ఊషన్న, వెంకటయ్య పాల్గొన్నారు.

బండ్ వల్ల సామాన్య ప్రజలకు ఇబ్బంది..

- రంగ నాయక స్వామి ఆలయ అభివృద్ధి బాధ్యత నాది
- విచారించి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం
- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై7, ప్రభాతవార్తః జడ్చర్ల రంగనాయకస్వామి గుట్టపై గుండాన్ని పూడ్చి వేసిన ఘటనపై స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి స్పందించారు. ఆదివారం జడ్చర్ల బండ్‌కు పిలుపునివ్వడాన్ని విరమించుకోవాలని ఆయన కోరారు. గుండం పూడ్చి వేసిన ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులు ఎవరైనా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పారు. త్వరలోనే ఆలయ అభివృద్ధికి సంబంధించి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామన్నారు. బండ్ వల్ల సామాన్యులు ఇబ్బందులు పడుతారని పాఠశాలల విద్యార్థులకు సతం ఇబ్బంది కలుగుతుందని చెప్పారు. కావునా స్థానిక ప్రజలు ఈ విషయం ఆలోచించి జడ్చర్ల బండ్ ఆలోచన విరమించుకోవాలని కోరారు.

స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

లోక కళ్యాణార్థ పూజల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

(మొదటి పేజీ తరువాయి)

చేశామన్నారు. 83వ అతి రుద్ర మహాయాగాన్ని నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించడం ఎంతో పుణ్యఫలమన్నారు. భక్తుల దాతృత్వంతో నిర్వహిస్తున్న కార్యక్రమం సంకల్ప బలంతో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులకు స్వామి వారి తీర్థప్రసాదలను అందించారు. కార్యక్రమంలో భక్తులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు ఉన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

కొత్తకోట జులై 07 ప్రభాతవార్త: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తకోట గవర్నమెంట్ హాస్పిటల్లో ఎస్సీ ఉపకులాల రాష్ట్ర కమిటీ, బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి కొత్తకోట మండల కమిటీ ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సిరివాటి రామకృష్ణ, సిరిగిరి శ్రీను, రాష్ట్ర నాయకులు కొత్తకోట మండల మాజీ అధ్యక్షులు ఎడవల్లి విజయ్, కొత్తకోట మండల అధ్య క్షులు సిరిగిరిఈశ్వర్,మండల ప్రదాన కార్యదర్శి సిరిగిరి శ్రీరామ్, మండల ఉపాధ్య క్షులు ఎడవల్లి సర్వేశ్వర్, చెలిమిళ్ళ ఎల్లప్ప, సిరివాటి ఆంజనేయులు, సిరిగిరి శ్రీను,సిరివాటి నరసింహ, పి శంకర్, గణేష్, రాములు, వీరేష్, సోషల్ మీడియా కొత్తకోట మండల కార్యదర్శి సిరివాటి ఆంజనేయులు పాల్గొన్నారు.